




ప్రజాజ్యోతి
ఖమ్మం
గురువారం 14-3-2024 పేజీలు : 6

రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే

# కమ్యూనిస్టులు కర్తవ్యం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతును పొందగలుగుతాం తమ్మినేని**

**ఖమ్మం మార్చి 13 ప్రజాజ్యోతి.**

మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం గా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శీను అధ్యక్షులు జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం అని ఆయన సందర్భంగా అన్నారు. మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూ మరొక పక్కన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ప్రజా సమస్యల పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దని, ఇచ్చిన వాగ్దాన అమలు చేసే ఓటు అడగాలని ప్రశ్నించాలని ఆయన సందర్భంగా అన్నారు. వేసవి తీవ్రతతో పంటలు ఎండి పోతున్న సందర్భంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ అమల్లో జరుగుతున్నటువంటి అవకతవకలు జరక్కుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటల సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల మీద పోరాటాల సిద్ధం కావాలని, ముఖ్యంగా సాగునీరు మిగతా 6లో...

## వచ్చే ఆగస్టు 15 నాటికి వైరా రిజర్వాయర్‌కు

# గోదావరి నీళ్లు : మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి మార్చి 13 ప్రజాజ్యోతి**

వచ్చే ఆగస్టు 15 నాటికి వైరాకు గోదావరి నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సీతారామ ఎత్తిపోతల పథకంలో 18 డిస్ట్రిబ్యూటరీ, మెయిన్ కెనాల్ కి.మీ. 100.525 వద్ద సర్ ప్లస్ రెగ్యులేటరీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నాలుగు నెలల్లో 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రాద్రి రాముని సన్నిధిలో సీఎం చేసిన వాగ్దానం నెరవేరిందన్నారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ లోకి వస్తాయని అన్నారు. డిప్యూటీ సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రులు హెలికాప్టర్లో హైదరాబాద్ వెళ్లనుండటంతో చీకటి పడుతున్నందున సభలో ప్రసంగించే సమయం లేకపోవడంతో వారు శంకుస్థాపన చేయగానే బయలు దేరి హైదరాబాదు వెళ్లారు. లింక్ కెనాల్ పూర్తి అయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ , తిమ్మరావుపేట ప్రాంతం నుంచి వైరా రిజర్వాయర్ లోకి వచ్చే నిమ్మ వాగులోకి సీతారామ లింకు కెనాల్ నుంచి నీరు విడుదల చేయాలని మంత్రి సూచించారు. ఈ లింకు కెనాల్ వల్ల మధిర నియోజకవర్గానికి అత్యధికంగా మేలు జరుగుతుందని ఆయన అన్నారు. తిమ్మారావుపేట సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలోకి గోదావరి జలాలను అనుసంధానం చేయడం ద్వారా ఆ నీరు కల్లూరు దాటిన తర్వాత మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మధిర ప్రాంతంలోని అత్యధిక ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇదే కాల్వ సీతారామ ప్రాజెక్టు నుంచి లింక్ కాలువ పాలేరు వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, నాగార్జునసాగర్ నిండిన , నిండకపోయినా , ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయకట్టు పూర్తిగా దాదాపు పది లక్షల ఎకరాలు పుష్కలంగా పంటలు పండుతాయని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించడం తన జీవిత లక్ష్యం అని ఆయన తెలిపారు. జూన్ నాటికి రిజర్వాయర్ లోకి నీళ్లు వచ్చే పనులు పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే తో సమన్వయం చేసుకుంటూ జూన్ 15 నాటికే పనులు పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వైరా లింక్ కెనాల్ కు సంబంధించి అన్ని రకాల అనుమతులు వచ్చాయని, నిధుల మంజూరి కూడా జరిగిపోయిందని, ఇక పనులు ప్రారంభించి, అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన

# కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో కాలయాపన చేసింది
- మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు ఎన్నో ఉద్యమాలు చేశాం
- విలేకరుల సమావేశంలో అసంఘం మున్నూరుకాపు సంఘం

ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మిగతా 2లో...



## 14 గురువారం తో ముగియనున్న ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ గడువు : జిల్లా కలెక్టర్ వి పి గౌతం

ఖమ్మం ప్రతినిధి మార్చి 13 ప్రజా జ్యోతి




త్వరలో జరుగబోవు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితా యందు ఓటరుగా నమోదు చేసుకొనుటకు నేటి (గురువారం) వరకు మాత్రమే గడువు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొననివారు, వారికి దగ్గరలోని తహశీల్దార్ కార్యాలయములో ఫారం -18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. మరియు ceotelanagana.nic.inఅనే వెబ్సైట్ ద్వారా కూడా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనవచ్చని తెలిపారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదుచేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తుమ్మలకు, పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన తిలక్

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 13 ప్రజా జ్యోతి



తాను అడిగిన వెంటనే రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గం 36 డివిజన్ లో హెల్త్ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించడం పట్ల ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ %బా% బ్లాక్ అధ్యక్షుడు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి, ఖమ్మం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ ఎర్రం బాలగంగాధర్ తిలక్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ట్రంకు రోడ్డు లోని అర్బన్ %వీ=ా% ఆఫీస్ ప్రక్కన %ణజూా% ఆఫీస్ నందు ఖమ్మం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం శంకుస్థాపన చేశారని హర్ష వ్యక్తం చేశారు. 15వ పంచవర్ష ప్రణాళిక నుంచి కోటి 43 లక్ష రూపాయలు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంజూరు చేశారని తిలక్ తెలిపారు.ఖమ్మం నగరం త్రీ టౌన్ ఏరియాలోని నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు పొందచ్చని ఆయన తెలిపారు. ఇక నుంచి దూర ప్రాంతానికి వైద్య సేవ కోసం ప్రజలు వెళ్లవలసిన అవసరం లేకుండా కాంగ్రెస్ సర్కార్ మన ప్రాంతంలోనే అర్బన్ హెల్త్ సెంటర్ ను నిర్మిస్తుందని తెలిపారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సత్తుపల్లి,మార్చి14 :(ప్రజాజ్యోతి)



నిరుపేద మున్నూరు కాపు కులానికి చెందిన వారికి ప్రభుత్వం నుండి సాయం అందించేలా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సత్తుపల్లి పట్టణ సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గంలోనూ వెనకబడిన వారు ఉన్నారని వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మున్నూరు కాపు కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, గాదే చెన్నారావు, తోట గణేష్, పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మరదలు భూమిపై కన్నేసిన బావ

### నా భూమిని కాపాడాలంటూ మంత్రి పొంగులేటి కి విన్నవించిన బాధితురాలు



**తిరుమలాయపాలెం, మార్చి 13, ప్రజాజ్యోతి :** భర్త చనిపోయి ఒంటరిగా ఉంటున్న మరదలు కి చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ సహకారాలు అందించవలసిన సొంత బావ అత్త మామ పంచి ఇచ్చిన భూమిలో ఎకరం భూమి ఇవ్వాలంటూ ఐదు సంవత్సరాలు నుండి మరదల్ని ఇబ్బందులు గురిచేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుల్లోకి వచ్చింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామానికి చెందిన చీమ వీరమ్మ అదే గ్రామానికి చెందిన చీమ నారాయణ మేనమామ కావడంతో సుమారు 30 సంవత్సరాల క్రితం ఇరు కుటుంబాలు నారాయణకు, వీరమ్మకు పెద్దలు కుదిర్చిన వివాహం జరిపించారు. ఇట్టి క్రమంలో అత్తమామల ద్వారా వచ్చిన సిరాస్తిని పంచగా నా భర్త అయినా చీమ నారాయణకు 5 ఎకరాల వ్యవసాయ భూమి, మా బావ అయిన చీమ లక్ష్మయ్యకు 5 ఎకరాలు భూమి పెద్దమనుషుల సమక్షంలో సుమారు 25 సంవత్సరాల క్రితం పంచి ఇచ్చినారు. ఈ క్రమంలో నా భర్త సీమ నారాయణ ఆరోగ్యం బాగాలేక అనారోగ్యంతో మృతి చెందాడు మా బావ లక్ష్మయ్య నా భర్త నారాయణ కు పంచి ఇచ్చిన కూసుమంచి మండలం చేగమ్మ రెవెన్యూ పరిధిలోని 20 గుంటల భూమి తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి రెవెన్యూ పరిధిలోని 20 గుంటల భూమిని నాకు రిజిస్ట్రేషన్ చేయాలని సుమారు ఐదు సంవత్సరాల నుంచి ఒత్తిడి తెస్తూ మనోవేదన గురిచేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది భర్త చనిపోయి ఇద్దరు పిల్లలను పెంచుకుంటూ ఒంటరిగా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటుంటే సొంత బావ వేధింపులకు గురి చేస్తున్నాడని ఆయనకు రాజకీయ అండలు ఉన్నాయని నన్ను ఏమి చేయలేవు అని ఆమెను ఇష్టం వచ్చినట్టు తిడుతూ నాపై దాడికి ప్రయత్నించాడని చీమ లక్ష్మయ్య నుంచి నాకు ప్రాణహాని ఉందని నాకు రక్షణతో పాటు నా భూమి మీదికి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చీమ వీరమ్మ వినతి పత్రం అందించారు. వెంటనే ఆయన స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# మాటూరు అందరి వారు

### ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సమస్మరణ సభ




ఖమ్మం మార్చి 13 ప్రజాజ్యోతి

అమరులు మాటూరు రాంచంద్రరావు అందరి వారు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మం మంచికంటి మీటింగ్ హాలు లో ఎం .సుబ్బారావు అధ్యక్షులు గా రాంచంద్రరావు సమస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తో ఎంతో మంది ని సి పి ఎం కార్యకర్తలుగా తయారు చేయడానికి విద్యార్థి ఉద్యమం ద్వారా బీజాలు నాటిన వ్యక్తి మాటూరు అన్నారు. ఎన్నో కార్మిక ఉద్యమాల నిర్మత అని అన్నారు. చనిపోయేవరకు నిరంతర విద్యార్థి అన్నారు. గోర నిర్బంధం ఎదురైనా పార్టీ విష్యాలు బైటకు చెప్పని వ్యక్తి అన్నారు. ఆర్థికం ముఖ్యం కాదు. అందరి హితం ముఖ్యం అని నిరూపించిన వ్యక్తి అన్నారు. నిరంతర శ్రామికుడు అని సేవలు కొనియాడారు. తోలుత రాంచంద్ర రావు చిత్ర పటానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించారు. జక్కంపూడి నాగేశ్వర రావు ఆహ్వానం చేయగా, సీపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వేంకటేస్వర రావు, పి సోమయ్య, కె నర్సయ్య, రాజేశ్వర రావు, ఇద్య నాయకులు, న్యాయ వాధి ఇందిర, మాజీ నాయకులు భారతి, సీపీఐ నాయకులు సింగు నరసింహ రావు, టేలీకం యూనియన్ నాయకులు జి సాంబ శివరావు, న్యాయవాది వంజాకుల లక్ష్మీ నా రాయణ, గ్రానైట్ ఓనర్స్ యూనియన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,టీ మీడియా చైర్మన్ శనగపాటి మురళి కృష్ణ తదితరులు ప్రసంగించారు.

## ఖమ్మం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఖమ్మం మార్చి 13 ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కి ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ను మేనిఫెస్టోలో పెట్టి ముఖ్యమంత్రిగా వారు ఇచ్చిన హామీని యెన్నికల హామీ మేర కాంగ్రెస్ ప్రభుత్వం యేర్పాటు జరిగిన 100 రోజుల లోపునే మాట నిలబెట్టుకొని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి తెలంగాణ "ఆర్యవైశ్య కార్పొరేషన్ " ను ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్రం యావత్తు ఆర్యవైశ్యులందరూ మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతా పూర్వకంగా ధన్యవాదాలు తెలిపి వారి చిత్రపటానికి "పాలాభిషేకం" చేసినారు . ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపి అనంతరం వారి చిత్రపటానికి ఖమ్మం నగర ఆర్యవైశ్య కార్యవర్గం, పాలకవర్గం మరియు గౌరవ సలహాదారులు, ఇతర ప్రముఖులు "పాలాభిషేకం" చేశారు . అలాగే రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మరొక మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , మరియు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గం గుమ్మడవెల్లి శ్రీనివాస్, దేవకి శ్రీనివాస్ , మాసెట్టి వరప్రసాద్ , బూర్లె పుల్లారావు , నకరికంటి సతీష్, గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు, కలవకుంట్ల గోపాల్ రావు , యర్రం బాలగంగాధర్ తిలక్ , తూములూరి లక్ష్మీనరసింహారావు , మాడిశెట్టి మదన్మోహన్ , గెల్లా కృష్ణవేణి, అవోపా కృష్ణమూర్తి , ఎడమకంటి రామారావు , ఎర్రం రామకృష్ణ, కొదుమూరు మోహన్ రావు, తేలు కుంట్ల ధనుంజయరావు, గెల్లా రవి, మిట్టపల్లి రవి, కొదుమూరు నాగేశ్వరరావు, కనకిచర్ల రాజారావు, కొదుమూరి భద్రయ్య తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

### ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి నవీన



**బోనకల్, మార్చి 13, ప్రజాజ్యోతి:**
మండల పరిధిలోని పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందాపురం (ఎల్)నందు 10వ తరగతి విద్యార్థులు కు కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం పట్టణానికి చెందిన శ్రీసన్ షైన్ ఇన్ ఫ్రా డవలపర్స్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నున్నా పుల్లారావు మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్ష లు రాయాలని,చదువుకున్న పాఠశాలకు కన్న తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల అవసరాల నిమిత్తం ఐదు వేల రూపాయలను అందించారు.అలాగే పదవ తరగతి లో మొదటి స్థానం వచ్చిన వారికి బహుమతి గా ఐదు వేల రూపాయలను అందిస్తానని అన్నారు,తన సహచరుడు ఇరుగు నవీన్ చేస్తున్న సేవా గుణం గురించి మండలంలో జిల్లాలో తన మిత్ర బృందం తో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాలు,తదితర సేవా కార్యక్రమాలను గూర్చి ప్రత్యేకంగా అభినందించారు. ఇరుగు నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి నడుచుకోవాలని, పాఠశాలకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పూర్వ విద్యార్థిగా నిరంతరం పాఠశాల అభివృద్ధి కై కృషి చేస్తానని పాఠశాలకు ఆర్థికంగా సహకారం చేసిన నున్నా పుల్లారావుని, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.పాఠశాల కు నగదును అందజేసిన నున్నా పుల్లారావుని పరీక్ష సామాగ్రిని అందజేసిన ఇరుగు నవీన్ ని ప్రధానోపాధ్యాయులు ప్రభావతి ప్రత్యేకంగా అభినదించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇరుగు నవీన్,రాధా కృష్ణ, తమ్మారపు మదన్ సాయి,చాపలమడుగు రాకేష్ మధు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి,బోధనా సిబ్బంది,బాలస్వామి,రాజు,తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చాం.. పేద ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

### మంత్రులు పొంగులేటి, తుమ్మల

**తిరుమలాయపాలెం, మార్చి 13, ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి, మంత్రి తుమ్మల అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలో 19 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని దానిలో సింహభాగం మహిళలకే ఉందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లో వారు ముందుంటారని వారి ఆర్థిక అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని త్వరలో వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇవ్వబోతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, పాలేరు



డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్దినేని మధు, తాహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తాహసిల్దార్ నరసింహారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, లహరి తిరుమలాయపాలెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూదిమెట్ల వెంకట్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం మార్చి 13 ప్రజాజ్యోతి**
బుధవారం రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నాయకన్ గూడెం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, గట్టుసింగారం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, చేగొమ్మ గ్రామంలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, చౌటపల్లి గ్రామంలో 13 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతిఒక్కరి గడపకు ప్రభుత్వం చేరుస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష లు రాయాలి

**- విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి - నంబూరి నరసింహారావు**

**బోనకల్, మార్చి 13, ప్రజాజ్యోతి:**



మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి నరసింహారావు ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్ష లు రాయాలని, చదువుకున్న పాఠశాలలకు కన్న తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ దామల పుల్లయ్య ఎస్ఎంసి చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు ఎలగందుల రాజశేఖర్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణి లక్ష్మి చెక్కులు అందజేసిన చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య

**చింతకాని మార్చి 13 ప్రజాజ్యోతి**



మధిర శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి%డ% ఆర్థిక,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గారి సిఫార్సుతో..చింతకాని మండల రైతు వేదిక నందు.. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య గారి అధ్యక్షతన చింతకాని మండలంలోని 42మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎంపీపీ కోపూరి పూర్ణయ్య. కార్యక్రమంలో.. చింతకాని ఎంపీడీవో రామయ్య, చింతకాని తహసీల్దార్ ఏ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు బొర్రా ప్రసాద్, ఒర్సు వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్

**యస్ఐ: కే. వెంకటేష్**





**పెనుబల్లి, మార్చి 13, (ప్రజాజ్యోతి):**
పెనుబల్లి మండల కేంద్రంలోని వియంబంజర పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు బుధవారం వియ్యం బంజర ఎస్ఐ కే. వెంకటేష్ అధ్యక్షతన సుమారు 200 మంది సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ బృందంతో పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామంలో సుమారు రెండు కిలమీటర్ల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే. వెంకటేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజలకు ధైర్యాన్ని కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని, ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలనందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ర్యాలీ లో సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ బృందంతో పాటు వియ్యం బంజర ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**కారేపల్లి, మార్చి13, ప్రజాజ్యోతి :** సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని జిల్లా మున్నూరు కాపు సంఘం మహిళ కమిటీ అధ్యక్షురాలు పగడాల మంజుల ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు మున్నూరు కాపు కులస్తులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా అందుకు సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, వైరా శాసనసభ్యుడు మాలోతు రా%శీ%దాసు నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పగడాల మంజుల, గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, అడప పుల్లారావు, కంచి రమేష్, నూకల నగేష్, బండి శ్రీనివాసరావు, బండి వెంకన్న, కవాటి సురేష్, నర్సింగ్ అశోక్, ఆది సతీష్, నూకల శ్రీధర్, కేతి మల్ల పృథ్వీరాజ్, కందుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ముదిగొండ మార్చి 13(ప్రజాజ్యోతి)** మండల కేంద్రం ముదిగొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ. బుధవారం పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ పార్టీ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్ విద్యార్థులకు అందజేశారు. 66 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ తో పాటు ఇతర సామాగ్రి కలిగివున్న కిట్టును ప్రతి విద్యార్థికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా ప్రశాంతత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఏడాది మొత్తం చదివినది, నేర్చుకున్నది ఒక పేపర్ పై ఉంచడమే పరీక్షా అని విద్యా సంవత్సరంలో మనం ఎంత బాగా నేర్చుకున్నామో, నేర్చుకున్న దాన్ని ఎంత బాగా పరీక్షలు రాశాము అనే దానిపై మన మార్కులు ఆధారపడి ఉంటాయని అన్నారు. మార్కులు మన చదువుకి కొలమానం తప్ప ప్రతిభకు కొలమానం కాదని మనం ఎంత ప్రతిభ కలిగి ఉంటే జీవితంలో అంత పైకి వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే. శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు పాలభిషేకం

### కృతజ్ఞతలు తెలిపిన మండల మున్నూరు కాపు నాయకులు



**ముదిగొండ మార్చి 13(ప్రజా జ్యోతి)** మంగళవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై కృతజ్ఞతలుగా బుధవారం మండల కేంద్రమైన ముదిగొండలో సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా తమ సమస్యలను గత ప్రభుత్వాలకి విన్నవించుకున్న పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే మేము ఎంతగానో ఎదురు చూస్తున్న మున్నూరు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన సీఎంకు, మంత్రులకు ఎంతో రుణపడి ఉన్నామని తమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపీపీ పసుపులేటి లక్ష్మి, గుంటి కాశయ్య, ముత్తినేని సత్యనారాయణ, కాకర్ల మాధవరావు, గొడ్డిముక్కల ఉపేందర్, కనపర్తి వీరబాబు, సాదినేని వెంకటేష్, పెరుమాళ్ళ పుల్లయ్య, ఆవుల కాశయ్య, తిరుమలశెట్టి అన్వేష్, కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



**కల్లూరు మార్చి 13(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చంద్రుపట్ల హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు పాటలతో, ఇప్పటివరకు పాఠశాలకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మధుర జ్ఞాపకాలని నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాదిక్ ఆలీని చప్పట్లతో, పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలకు వెళ్లేముందు పలు సూచనలు చేశారు. అదేవిధంగా హైస్కూల్ నుండి పరీక్షా సెంటర్ కు వెళ్ళటకు రవాణా సౌకర్యానికి అయ్యే ఖర్చులు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తారని తెలియజేశారు. పరీక్షలకు కావలసిన పాడ్, పెన్నులు, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ తదితర పరీక్షా సామాగ్రి విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ సమయం పాటించాలని, ధైర్యంగా వచ్చిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాసి, చక్కని చేతిరాతతో ఆలోచించి తప్పులు లేకుండా రాయాలని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని ఉన్నత విద్యలు అభ్యసించి పాఠశాలకు మంచి పేరు తేవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుక్క నాగమ్మ, పెద్దలు వల్లభనేని భద్రయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**చింతకాని మార్చి ( ప్రజా జ్యోతి)** మాజీ జెడ్పిటిసి కూరపాటి తిరిషచింతకాని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చింతకాని మండలం మాజీ జెడ్పిటిసి కూరపాటి తిరిష హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో ఆరు సంక్షేమాలు పథకాల్లో అన్ని ప్రవేశపెడతామని మాట చెప్పి మాట ప్రకారం అన్ని ప్రవేశపెట్టిందని అన్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్, 200 యూనిట్లు ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి విషయాలపై ఇప్పటికే ప్రారంభించారని ఈ సంక్షేమ పథకాల వల్ల గ్రామాల్లోని మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అండగా ఉంటామని గ్రామాల్లోని మహిళలు చెబుతున్నారని ఆమె అన్నారు, ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు, గ్రామంలో ఎవరికైనా గృహ జ్యోతి సంబంధించి పథకాలు రానివారు చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు, గ్రామాల్లో అందరికీ ఆర్ గ్యారంటీల పథకాలు అందుతాయని అన్నారు, పథకాలు పై తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కోరారు

# ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

- ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై సంఘం నాయకుల హర్షం

- బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ కి కృతజ్ఞతలు



**బోనకల్, మార్చి 13, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా మత్స్యశాఖ సొసైటీల కన్వీనర్ బొమ్మకంటి సైదులు, మండల అధ్యక్షులు గణపారపు వెంకటేశ్వర్లు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మకంటి సైదులు మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతో మత్స్య కారులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ముదిరాజ్ లకు ఎన్నో హామీలను ఇచ్చి విస్మరించారని, కానీ నేడు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పాలన యొక్క నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. దీనితో పాటు కార్పొరేషన్లకు త్వరలోనే చైర్మన్ లను, డైరెక్టర్ లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్డిబోయిన ఉద్దండ్, మత్స్యశాఖ అధ్యక్షులు దూబ శ్రీను, జ్వాలా స్వామి ఆకం శ్రీను, దుప్పకొరివి వీరభద్రం, కొమిన్ని సీతారాములు తదితరులు ఉన్నారు.

### ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన

## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మార్చి 13 ప్రజాజ్యోతి**
నగరంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు బుధవారం శంఖుస్థాపనలు చేశారు. రూ. 143.00 లక్షలతో పాత జిల్లా విద్యాధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించనున్న పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనానికి, రూ. 2.80 కోట్ల వ్యయంతో పాత మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్మించనున్న జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణాల పనులకు మంత్రులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాల తో లైబ్రరీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా చేసినట్లు ఆయన అన్నారు. సాగర్ లో నీళ్ళు లేనందున కర్నాటక నుంచి నీటి విడుదల కు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఖమ్మం లో ప్రభుత్వ భూములు పరిరక్షణ కు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పేదలకు అన్నదానం చేస్తున్న ఇస్కాన్ సంస్థ కు భూమి కేటాయింపు చేస్తామన్నారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూదాన్ భూములు స్వాధీనం చేసుకోవాలన్నారు. వెనుకబడిన కులాలు సమగ్ర అభివృద్ధి చెందాలనే కార్పొరేషన్ ల ఏర్పాటు చేశామన్నారు. భద్రాద్రి శ్రీ రామచంద్రుని ఆశీస్సులుతో నలభై ఏళు ్లగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు కు అనుసంధానం చేసే లింక్ కెనాల్ కోసం వైరా రిజర్వాయర్ వద్ద శంకుస్థాపన చేస్తూన్నామన్నారు. రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని, దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారం ప్రజల గుమ్మాల వద్దకే అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యం పేదవారి కష్టాలు తీర్చడం, పేదవారికి అండగా వుండడమేనని అన్నారు. ప్రజలు కోరుకున్నవాన్ని, ఉద్యోగాలతో సహా ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలలలోనే సుమారు 31 వేల ఉద్యోగాలు నియామకం చేశామన్నారు. టీఎస్ పిఎస్సి ద్వారా సుమారు 2 లక్షల ఉద్యోగాలు పేరుకుపోయి ఉన్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన గ్రూప్ 1 నుండి 4 వరకు అన్ని నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. మెగా డిఎస్సి ద్వారా 11062 ఉద్యోగాలు ప్రకటించామన్నారు. 2008 డీఎస్సిలో అర్హులైన నిరుద్యోగులందరికి ఉద్యోగాలిస్తామన్నారు. ఖమ్మం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ని కష్టాలు ఉన్న ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, గ్రంథాలయ కార్యదర్శి మంజు వాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అభినందన సభ

### సృజనాత్మకతను వెలికితీయడానికే టాలెంట్ టెస్ట్ - పరకాల సిఐ రవి రాజా

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 13, ప్రజా జ్యోతి.:** పరకాల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో గత నెలలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ విజేతలను బహూకరించే అభినందన సభను పరకాల పట్టణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల పట్టణ సిఐ రవి రాజా హాజరై మొదటి స్థానంలో నిలిచిన శారద హైస్కూల్ విద్యార్థి లక్ష్మీ రాజు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ ఆర్ డి జి హై స్కూల్ విద్యార్థి డి సిరి లకు, సీఐ అలాగే గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ఎఫ్ఐ షీల్డ్, రైటింగ్ బహుకరించారు. అలాగే సిఐ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం 10వ తరగతి చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను అలాగే తమలోని టాలెంట్ ను వెలికితీయడానికే ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే పరకాల మండలంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం సంతోషకరమని




టాలెంట్ టెస్ట్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐకి అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, కాకతీయ యూనివర్సిటీ జస్వంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, మండల కార్యదర్శి ప్రేమ్, పరకాల పట్టణం అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న పంచలింగాల శివాలయం

### వెయ్యి సంవత్సరాలు పూజలు అందుకున్న శివపార్వతులు

**ఆత్మకూర్, మార్చి 13, ప్రజా జ్యోతి.:** కాకతీయుల కాలంలోనే ఎందరో ఋషులు తపస్సు చేసిన పుణ్యస్థలమైన ఆత్మకూరులో అప్పటి రాజులు ఎంతో భక్తి శ్రద్ధలతో పంచలింగాల శివాలయాన్ని నిర్మాణం చేశారు.

కాకతీయుల కాలం నుంచి నేటి వరకు 1000 సంవత్సరాలు పైబడి పూజలు అందుకున్న పంచలింగాల శివాలయం కాలక్రమేణ శిధిలా వ్యవస్థకు చేరుకుంది. వరంగల్ వరంగల్ జాన సరస్వతి పీఠాధిపతి శ్రీ శ్రీ పవన్ కుమార్ శర్మ దేవాలయాన్ని సందర్శించి ఎంతో మహిమ గల దేవాలయం ఈ దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయాలంటే ముందుగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించాలని గ్రామస్తులకు సూచించారు.

### ఆస్తి పన్ను వసూలు కౌంటర్లను సందర్శించిన

## మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం కార్పొరేషన్ ఖర్చు 13 ప్రజాజ్యోతి**
ఈరోజు కమిషనర్ ఆస్తి పన్ను వసూలు చేస్తున్నటువంటి కౌంటర్ల లను ఉదయం సందర్శించారు. ఏ డివిజన్లో ఎంత మంది టాక్స్ కట్టాల్సి ఉంది టాప్ 20 లో ఎంతమంది ఉన్నారు. అనేది పరిశీలించారు అంతే టాప్ 20 లో ఉన్నటువంటి బకాయిదారుల గృహాల దగ్గరికి వెళ్లి అక్కడ వారితో సాధ్యమైనంత త్వరగా మీ పన్ను బకాయిని కట్టాలని ఇంటి యజమానులకు సూచించారు. సంబంధిత బిల్ కలెక్టర్ %=వా% లని ఎక్కువగా ఉన్నటువంటి భవనాలని తరవుగా వెళ్లి అడగాలని ఆదేశించారు. ఇంటి పన్నుతోపాటు పంపు పన్ను కూడా వసూలు చేయాలని ఆదేశించడం జరిగినది. గాంధీచౌక్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ భవనాలు కి ఎంత ఆస్తి కర్నూలు ఉన్నదనేది అని చూసి ఎక్కువగా ఉన్నటువంటి భవన యజమానులతో మాట్లాడి వారి పన్ను ని త్వరగా చెల్లించాలని చెప్పారు. అంతే గాంధీ చౌక్ లో దుకాణాలు ( షాపు లు )అన్నిటికి ట్రేడ్ లైసెన్స్ కడుతున్నారా లేదా అనేది కూడా చూడడం జరిగినది. ట్రేడ్ లైసెన్స్ ఎంతవరకు వసూలు చేశారు, ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాలు ఉన్నాయనేది సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రేడ్ లైసెన్స్ ఉన్న దుకాణా దారులందరూ రెన్యువల్ చేసుకున్నారా లేదా అనేది పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అసిస్టెంట్ కమిషనర్ సంపత్ పాల్గొన్నారు



## రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే

**(మొదటిపేజీ తరువాయి)**

తాగునీరు సమస్య నియోజకవర్గంలో ఉందని దీనికోసం సాగర్ నీటిని విడుదల చేయాలని, ఉద్యమించాలని, పత్తి మిర్చి ధరలకు గిట్టుబాటు కల్పించాలని అలాగే నియోజకవర్గంలో ప్రజలుకుంటున్న స్థానిక సమస్యల మీద కూడా ఉద్యమించాలని ఆయన సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవేటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నంద్ర ప్రసాద్, ఊరటి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమాణరెడ్డి డివిజన్ మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, పోషపొంగు వీరన్న తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్ బింగి రమేష్, మల్లెల సర్వంతరావు, రాజు, తుకుషా కుల లింగయ్య, పకడి కత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండల్, పొన్నగంటి సంగయ్య, సుమతి, బి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, మామిళ్ళ సంజీవరెడ్డితో పాటుగా మరో 150 మంది ఈ జనరల్ బడే సమావేశంలో పాల్గొన్నారు.